**e Sarkari Results**

# 14,494 పోస్టులతో

# డీఎస్సీ-2018

| ఏ కేటగిరీలో ఎన్ని పోస్టులంటే | |
|---|---|
| పోస్టు కేటగిరి | ఖాళీలు |
| సెకండరీ గ్రేడ్ టీచర్ | 5655 |
| స్కూల్ అసిస్టెంట్ | 3119 |
| లాంగ్వేజ్ పండిట్ | 260 |
| పీ ఈటీ | 1115 |
| మ్యూజిక్ | 77 |
| మోడల్ స్కూల్స్ | 938 |
| ఐఈడీఎస్ఎస్ | 860 |
| మున్సిపల్ స్కూల్స్ | 1147 |
| ఎస్ఏ (కంప్యూటర్ లిటరసీ) | 1023 |
| మొత్తం | 14494 |

- ప్రతిపాదించిన పాఠశాల విద్యా కమిషనరేట్
- 2018 అక్టోబరు 31 నాటికి రెగ్యులర్ ఖాళీల పరిగణన
- ప్రభుత్వం ఆమోదించిన పోస్టులకే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్



అమరావతి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 14,494 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు వీలుగా డీఎస్సీ-2018 నోటిఫికేషన్ విడుదలకు కసరత్తు జరుగుతోంది. ఈమేరకు ఖాళీలతో కూడిన ప్రతిపాదనను పాఠశాల విద్యా కమిషనరేట్ సర్కారుకు పంపించింది. ఇందులో ఎస్‌జీటీ, ఎస్ఏ, ఎల్పీ, పీఈటీ, మ్యూజిక్, కంప్యూటర్ లిటరసీ పోస్టులు ఉన్నాయి. 2018 అక్టోబరు 31 నాటికి అందుబాటులో ఉండే రెగ్యులర్ ఖాళీలను పరిగణలోకి తీసుకోనున్నారు. అలాగే మోడల్ స్కూల్, ఐఈడీఎస్ఎస్, మున్సిపల్ స్కూల్ టీచర్ పోస్టులు కూడా వీటిలో కలిపి ఉన్నాయి. వీటికి మాత్రం 2017 అక్టోబరు 31 నాటికి ఉన్న ఖాళీలను మాత్రమే లెక్కలోకి తీసుకున్నారు. ఎస్‌జీటీ పోస్టుల్లో 58 కన్నడ పోస్టులు కూడా ఉన్నాయి. తొలిసారి పీఈటీ (ఫిజికల్ లిటరసీ), ఎస్ఏ (కంప్యూటర్ లిటరసీ) పోస్టులను సృష్టించి నోటిఫై చేస్తున్నారు. అయితే పాఠశాల విద్యా కమిషనరేట్ ప్రతిపాదించిన టీచర్ పోస్టుల్లో ఎన్నింటికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందన్న విషయమై ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఆమోదించిన పోస్టులకు మాత్రమే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీచేస్తుందని సమాచారం.

## సుప్రీంకోర్టుకు సమర్పించిన ఖాళీలు .. 9,259

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో 9,259 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోగా భర్తీ చేస్తామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అన్ని కేడర్లలో కలిపి మంజూరైన టీచర్ పోస్టులు 1,62,609 ఉండగా, ప్రస్తుతం 1,56,757 మంది టీచర్లు పనిచేస్తున్నారు. విద్యార్థి, టీచర్ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకుంటే 4,789 మిగులు పోస్టులు, 8,196 తక్కువ పోస్టులు ఉన్నట్లు గుర్తించారు. అంటే మొత్తంమీద 3,407 పోస్టులు అవసరమని తేల్చారు. అలాగే మంజూరైన పోస్టులలో 5,852 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం మీద 9,259 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించి.. ఈమేరకు వివరాలను సుప్రీంకోర్టుకు సమర్పించారు.

AP DSC 2018 Notification